ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
సోమవారం, 06 జనవరి 2025



# భక్తి పరవశంలో గరికపాటి నరసింహారావు ప్రవచనలు

- వీరభద్ర భజన మండలి రామచంద్రపురం మొదటి బహుమతి
- వీర ప్రతాప మారుతి భజన మండలి యాదగిరిగుట్ట రెండవ బహుమతి
- శ్రీ వెంకటేష్వర భజన మండలి వనస్థలిపురం మూడవ బహుమతి

బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మిగతా 2లో..

భూదాన్ పోచంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోత పట్టణ కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలోని పాండురంగ స్వామి భజన మండలి 50వ స్వర్ణోత్సవాలలో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహించిన తెలుగు ఉమ్మడి రాష్ట్రాల స్థాయి భజన పోటీల్లో భాగంగా 50 బృందాల భజన బృందాలు

మిగతా 2లో..

# గిరిజన హక్కుల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది





- -టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- -తెలంగాణ సర్కార్ చేపట్టిన కుల సర్వే దేశానికి రోల్ మోడల్
- -జానారెడ్డి అనుభవంతో ముందుకు వెళ్తాం...
- -వారి అభివృద్ధి కోసం పరితపిస్తున్న నేత రాహుల్ గాంధీ
- -ప్రజల ఆవేదన తెలుసుకోవడమే జోడో యాత్ర లక్ష్యం
- -ఆదివాసీ శిక్షణ శిబిరంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- - నాగార్జునసాగర్ లో గిరిజన ఆదివాసీ శిక్షణ తరగతులు

నిడమానూరు,జనవరి 05(ప్రజాజ్యోతి): జల్-జమీన్-జంగిల్ నీరు, భూమి,అటవీ వనరులు నినాదాన్ని ఆధారంగా తీసుకుని గిరిజనుల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం నాగార్జునసాగర్ లోని విజయ్ విహార హోటల్లో నిర్వహించిన నేటి నుంచి వారం రోజుల పాటు జరగనున్న ఆదివాసీ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సహజ వనరుల పై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధానిగా చూడటం తమ కల అని, ఆ కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు, బాధలను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని వివరించారు.గిరిజన హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శిస్తూ, రాహుల్ గాంధీ గిరిజన అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకుడని ప్రశంసించారు. సహజ వనరుల పై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారని గుర్తుచేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని తమ కల అని.. కల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని సూచించారు. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని చెప్పారు. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. నాగార్జున సాగర్ అంటేనే శిక్షణ శిబిరాలకు నిలయమని చెప్పారు. బుద్ధుడికి నిలయమైన నాగర్జున సాగర్లో గిరిజనులు శిక్షణ శిబిరం ఏర్పాటు

మిగతా 2లో..



## ఏఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

- పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసి లు
- గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను భర్తీ చేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏ ఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి

మిగతా 2లో..

## బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు

పెంచిన డైట్ చార్జీల మేరకు మెనూ పెడుతున్నారా లేదా పరిశీలించేందుకే పర్యటన

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



యాదాద్రి భువనగిరి, జనవరి 05(ప్రజాజ్యోతి): ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ, బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పర్యటించారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. డైట్ చార్జీలు పెంచక ముందు, పెంచిన తర్వాత మెనూ లో వచ్చిన మార్పులు నాణ్యత పాటిస్తున్నారా లేదా, శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్టోర్ రూమ్ను , తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో

మిగతా 2లో..

# ఏఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకుగాను తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని, అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను,విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసి లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి, బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్రెషన్ పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐ లో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు.

# గిరిజన హక్కుల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. నాగార్జునసాగర్ శిక్షణ శిబిరాలకు నిలయమని, ఈ ప్రాంతం గిరిజన శిక్షణకు అనువుగా ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తోందని, అటవీ హక్కుల చట్టం తీసుకురావడంలో తమ పాత్రను గుర్తుచేశారు. కులగణన సర్వే పై చర్చ కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, సర్వే 90% పూర్తయిందని తెలిపారు. గిరిజనులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా నిలవాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు.ఈ శిక్షణ శిబిరంలో ఏఐసీసీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, కో- ఆర్డినేటర్ కొప్పుల రాజు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఇతర డీసీసీ అధ్యక్షులు, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు ,ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు,సీనియర్ నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.





# భక్తి పరవశంలో గరికపాటి నరసింహారావు ప్రవచనలు

మొదటిపేజీ తరువాయి..

పాల్గొనగా అందులో ఫైనల్ రౌండ్ కు 12 చేరుకున్నాయి. ఇందులో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు నాలుగు కౌన్సిలేషన్ బహుమతులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.
కౌన్సిలేషన్ బహుమతి ఒక్కొక్కటి 5000 రూపాయల చొప్పున ప్రశంస పత్రంతో పాటు నగదు అందజేయబడుతుంది.
ఫస్ట్ సెకండ్ తాడు బహుమతులకు ముందు ప్రకటించిన విధంగా నగదు బహుమతితో పాటు ప్రశంస ప్రభుత్వం ఫీల్డ్ ను అందజేయబడుతుందని నిర్వాహకుల తెలిపారు

మొదటి బహుమతి
వీరభద్ర భజన మండలి రామచంద్రపురం వనపర్తి రెండవ బహుమతి వీర ప్రతాప మారుతి భజన మండలి యాదగిరిగుట్ట మూడవ బహుమతి శ్రీ వెంకటేష్వర భజన మండలి వనస్థలిపురం వారు పొందారు. ఈ సందర్భంగా పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనామృతంతో పాటు స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో
మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ్య పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ నాయకులు భారత పురుషోత్తం అంకం మురళి భోగ స్వామి భారత రాజేంద్రప్రసాద్ మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ పాండురంగ భజన మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రాల నరసింహ పుప్పాల నాగేష్ ప్రతినిధులు గుండు వెంకటేశం గుత్తికొండ పెంటయ్య ఎలగందుల సదా నందం రవీందర్ నోముల అశోక్ కృష్ణ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి..

చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించింది అందులో భాగంగా తాను బీబీనగర్ హాస్టల్ ను సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది









# యువత క్రీడల్లో ముందుండాలి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి



**నార్కెట్ పల్లి : జనవరి 05 (ప్రజాజ్యోతి)** మండలంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగాఎల్లారెడ్డిగూడెం ఇందిరమ్మ కాలనీకి చెందిన రెబల్ టీమ్ కు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి టీషర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయని ప్రతి యువకుడు క్రీడల్లో ముందుండాలని అన్నారు. టోర్నమెంట్ లో గెలిచి ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండు రవి, బోల్లెదు సైదులు, దండు శ్రీను, దండు శంకరయ్య, మాడగొని సైదులు,బొడ్డుపల్లి శంకరయ్య యూత్ సభ్యులు ఇంద్రకంటి శ్రీను, దండు జయరాం, ఇంద్రకంటి సురేష్, జయంత్, చింటు,గణేష్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సాయం బియ్యం అందజేత



**ఆలేరు, జనవరి 5 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తమ బాల్య స్నేహితురాలికి 1992-93 బ్యాచ్ (పదవ తరగతి) కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం, బియ్యం అందజేసి తమ సహృదయతను చాటుకున్నారు. ఆలేరు పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థి మాధవి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మాధవికి తామున్నామంటూ ఆమెకు రూ.42,500, మరో స్నేహితురాలు లక్ష్మీప్రసన్నకు 50 కేజీల బియ్యం అందజేస్తూ ఆమెకు తమ అందరం అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా తమకు చెప్పాలంటే ఆమెకు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎలగల కుమారస్వామి, పాసి కంటి కృష్ణ, గిరి మహేందర్, చంద్రగిరి రమేష్, గాడిపెల్లి కృష్ణమూర్తి, బాల లక్ష్మి, సరస్వతి, అరుణ, శాంత కుమారి, నుస్రత్ తదితరులు ఉన్నారు.

# కట్కూరి రామచంద్రారెడ్డి 43వ వర్ధంతి జయప్రదం చేయాలి

**ఆలేరు, జనవరి 5 (ప్రజాజ్యోతి):** ఈ నెల 6న జరిగే సిపిఐ సీనియర్ నాయకుడు కట్కూరి రామచంద్రారెడ్డి 43వ వర్ధంతి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే కట్కూరి రామచంద్రారెడ్డి 43వ వర్ధంతి జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు పనిచేసే తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం సేనలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన రామచంద్రారెడ్డి భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాటాలు చేశారని, తన భార్య కట్టుకూరి సుశీల దేవి కొల్లూరు గ్రామ సర్పంచ్ గా గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు ధార ఓదయ, పొన్నబోయిన రవి, రాజు, బిక్షపతి తదితరున్నారు.



# సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి

**నల్గొండ జనవరి 5(ప్రజా జ్యోతి):** సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్మెంట్ పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి మిమ్మలను ప్రలోభ పెట్టీ మీ బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు, జాగ్రత్త. ఈలాంటి సంఘటన నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసు లో ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్మెంట్ చేయించి నకిలి అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్ల మోసగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల సోషల్ మీడియా ను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు మరియు పంపే మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాల పై 1930 కి కాల్ చేయడం లేదా https://www.cybercrime.gov.in/ వెబ్సైట్ లో నమోదు చేయడం లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెల్లి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పి సూచించారు .

# పటేల్ గూడెంలో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు



**ఆలేరు, జనవరి 5 (ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో అభయ ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో అభయ ఆసుపత్రి ఆధ్వర్యంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తన సొంత నిధులతో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ప్రతిరోజు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, వైద్య పరికరాలు స్థానిక ఆశా వర్కర్ వద్ద ఉంటాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేపించుకుంటూ వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు జహంగీర్, శ్రీశైలం, నర్సిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టంగుటూరులో కట్ట నరసింహారెడ్డి 36వ వర్ధంతి



**ఆలేరు, జనవరి 5 (ప్రజాజ్యోతి):** సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ సీనియర్ నాయకుడు టంగుటూరు గ్రామం మాజీ సర్పంచ్ పట్ట నరసింహారెడ్డి 36వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం టంగుటూరు గ్రామ నాయకుడు కామ్రేడ్ కడకంచి రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో డబ్ల్యూ జిల్లా నాయకురాలు కోలా అనిత జెండా ఆవిష్కరించగా, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఏకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ జన్నె మల్లేష్, కార్యదర్శి వసుపరి బాల మల్లేష్ లు మాట్లాడుతూ భూమి, భుక్తి, తెలంగాణ విముక్తి కోసం జరిగిన ప్రజా యుద్ధపంథా లో విరామం ఎరుగని పోరాటం చేస్తున్న క్రమంలో అతివాదం తలకెక్కిన అరాచక రాడికల్స్ కట్ట నరసింహారెడ్డి బ్రతికుంటే తమ ఆటలు సాగవని భూస్వామ గుండాలతో చేతులు కలిపి నరసింహా రెడ్డిని కిరాతకంగా నరికి చంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, ఐఎఫ్టియు నాయకులు పంగ అంజయ్య, ప్రజా సంఘాల శ్రేణులు వరలక్ష్మి, నాగరాజు, స్వామి, లక్ష్మీనరసయ్య, గణేష్, అంజయ్య, మల్లయ్య, సాయిలు, లక్ష్మయ్య, యాదయ్య, సునీల్, సత్తయ్య తదితరులు ఉన్నారు.



# నేడు ఆలేరులో నియోజకవర్గ స్థాయి క్రీడలు ప్రారంభం

**ఆలేరు జనవరి 5 (ప్రజాజ్యోతి):** నేడు ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో డాక్టర్ ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి జ్ఞాపకార్థం ఆలేరు నియోజకవర్గస్థాయి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి తెలిపారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాన్ని పరిశీలించిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొంటారని, క్రీడలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడలలో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడలకు అన్ని విధాలుగా సహకరించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, మాదాల జోసెఫ్, దశరథ రెడ్డి, మహేష్, కృష్ణ, చంద్రమౌళి, చంద్రకుమార్, సందీప్, శివాజీ, రామాంజి తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల ఈసీ సమావేశం




**నల్గొండ, జనవరి 5 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శిల జిల్లా ఫోరం ఈసీ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించారు. గ్రూప్ 2 పరీక్షలకు సెలవు లో వెళ్లి వచ్చిన పంచాయతీ సెక్రటరీలను రీ జైనింగ్ చేసుకోకుండా పెండింగ్ లో వున్న 103 పంచాయతీ కార్యదర్శులను జాయినింగ్ చేసుకోవాలని నేడు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం, 26 మంది జేపీఎస్ రెగ్యులర్ ఫైల్ కూడా విషయంపై చర్చించారు. రాష్ట్ర ఈ పంచాయతీ ఆపరేటజర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సందీప్ యూనియన్ ను టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు న్. మురళి ఆధ్వర్యంలో సంఘము లో విలీనం చేశారు. ఇందులో జిల్లా టి పి ఎస్ సి ఎఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి. షఫీ, జిల్లా సెక్రటరీ జి. సతీష్, కోశాధికారిగా గీతాంజలీ, వైస్ ప్రెసిడెండ్ రవికుమార్ చింతల, కె. రాజు, స్టేట్ జాయింట్ సెక్రటరీ ఈసీ మెంబర్ ఎండి.సత్తార్, జిల్లా జాయింట్ సెక్రటరీ గిరి, ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్స్ శివ, వెంకట్, రజియా తదితరులు ఉన్నారు. ఈ సమావేశం లో కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు ఎస్.కె. ఖాసీం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిళ్ళ మురళి, సెక్రటరీ జె. శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం

**మఠంపల్లి జనవరి 5 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసియున్న రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం ఘనంగా చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు కొండేటి రాంరెడ్డి దేవాలయం చైర్మన్ గా సింగారపు సైదులు ధర్మకర్తలుగా కంచాల వీరారెడ్డి పుట్టపాకుల మల్లీశ్వరి ఉబ్బేపల్లి సైదులు ఐతగాణి శివ నరగిరినాధుని కృష్ణమాచార్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మండల అధ్యక్షులు భూక్యా మంజూనాయక్,ఆదూరి కిషోర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు,ఎల్లారెడ్డి, పిచ్చిరెడ్డి, మాలోతు నాగు నాయక్,బలుసుపాటి రవి,మోడె లింగయ్య,గుండెపంగు కాశయ్య, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, ఇరిగెల సితరాంరెడ్డి, బూషిపల్లి పిచ్చిరెడ్డి, సింగారపు శ్రీనివాస్, నాగులుమీరా, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి



# రైస్ మిల్ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక భరోసా



**హుజూర్ నగర్ జనవరి (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన చింత శ్రీను కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.గత 25 సంవత్సరాలుగా పారుబాయిల్ రైస్ మిల్ డ్రైవర్ గావిధులు నిర్వర్తిస్తున్నాడు.ఆదివారం పారుబాయిల్డ్ టిఆర్ఎస్కెవి ఆధ్వర్యంలో 60 వేల రూపాయలు ఆర్థిక సాయన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు చలువాది సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ లేబర్ ఇన్సూరెన్స్, కుటుంబ భరోసా లాంటి ఇన్సూరెన్స్ ఉండాలని, మిల్లు డ్రైవర్లు జాగ్రత్తగా పని చేయాలని, అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ఈ ఎస్ ఐ హాస్పిటల్లో ఉచితంగా చికిత్స చేయిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సలిగంటి జానయ్య, సిఐటియు అధ్యక్షులు చింతకాయల పర్వతాలు, సిహెచ్ ఎర్రయ్య, ఎం వీరబాబు ,ఎస్ బాలకృష్ణ ,పి లింగయ్య, వి బ్రహ్మం,పి వెంకన్న, పి మల్లయ్య సీతారాములు, బి వెంకటరెడ్డి లోకేష్ ,డ్రైవర్లు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షునిగా నేతి రఘుపతి



**నల్గొండ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)** పద్మావతి కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.వీరసూరి జానకిరామ శర్మ ఎన్నికల అధికారిగా, నేలపట్ల సత్యనారాయణ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కాగా పద్మావతి కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షునిగా నేతి రఘుపతి, సహాయ అధ్యక్షులు ఏడు దొడ్ల వెంకట్రాంరెడ్డి, సహాయ అధ్యక్షులుగా కె. లక్ష్మి చారిని, ప్రధాన కార్యదర్శిగా కొండూరు ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా ఎం.ప్రభాకర్ రావు, ఎస్. కరుణాకర్ రెడ్డి, ఏ. పద్మావతి, కోశాధికారిగా గుత్తా నరసింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మామిడాల రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నటువారా మ్మోహన్, కే.సులోచన, ఎన్.శ్రీధర్, బి.రత్నకుమారి, కే.జవహర్లాల్, అలుగుబెల్లి వరలక్ష్మి, కుంభం గెల్వాల్ రెడ్డి, సిహెచ్ శోభారాణి, సింధు లవ కుమార్, ఎక్స్ అఫీషియో మెంబర్ గా వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డిని ఎన్నుకున్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఆత్మీయ భరోసా కింద 12 వేలు, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏటా 12 వేలు, రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించిందని, రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని కానీ 12 వేలు ఇస్తామనడం సరికాదు అన్నారు. ఈ పథకాల అమలు కోసం షరతులు పెట్టకూడదని ఎలాంటి కోతలు లేకుండా అందరికీ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా గతంలో పెండింగ్లో ఉన్న రుణమాఫీ కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా వారి ఖాతాలో జమ చేయాలన్నారు . ఎంతోమంది పేదలు ఇళ్లస్థలాలు, ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వారందరికీ సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే మరమత్తులు చేసి, అక్కడ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలను గుర్తించి వెంటనే వారికి పంపిణీ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వివక్ష చూపకూడదని పార్టీలకతీతంగా,నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించాల న్నారు. మహిళలకు 2500 ఇవ్వాలని, బస్సుల సంఖ్య పెంచాలని, పెన్షన్ కూడా నాలుగు వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పేదలకు అన్యాయం చేస్తే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్,చౌగాని సీతారాములు, భవాండ్ల పాండు, జాతంగి సైదులు,కోడి రెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, రామకృష్ణ, సైదులు, లింగయ్య, రాంరెడ్డి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐకమత్యంతో అభివృద్ధి సాదించాలి...!

*** యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ లో దూదిమెట్ల బాలరాజు యాదవ్**



**మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ) :** యాదవులు ఐకమత్యంతో రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాదించాలని తెలంగాణ స్టేట్ షీప్స్ అండ్ గోట్స్ డెవోలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు.అఖిలభారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండరును యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్ తో కలిసి ఆదివారం ఆయన ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఎవరికీ నష్టం చేయని జాతి యాదవులదని, జాతి సమగ్రతకు విద్య, రాజకీయ ఆర్థిక చైతన్యం ఎంతో ముఖ్యమన్నారు. ఆదిశగా తనవంతు సహకారం అందిస్తాన న్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి పది లక్షలు సాయం చేసేందుకు నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు .వివిధ రంగాలలో ప్రాముఖ్యత చాటుతున్న యాదవ్ కులస్తుల వివరాలు సేకరించి 20 ఏండ్లు గా యాదవ సంఘంక్యాలెండరు రూపొందిస్తున్న క్యాలెండరు రూపకర్త, సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చిమట మదార్, మాజీ జడ్పీటీసీ మట్టపల్లి సైదులు యాదవ్, కౌన్సిలర్లు మలగం రమేష్, చల్ల నాగమ్మ వెంకన్నయాదవ్ డిబీఆర్ యాదవ్, కృష్ణ, బిక్షం, పెద్దిబోయిన వెంకటరమణ. నడ్డి శివకృష్ణ, చిర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణ యువజన సంఘం అధ్యక్షులుగా సురేష్ ఎన్నిక



**నాగారం జనవరి 5 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో శనివారం నైట్ కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బొంద కోళ్ల సురేష్, ఉపాధ్యక్షులుగా సంగిశెట్టి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల అరవింద్, కోశాధికారిగా గుం టూరు ప్రకాష్, ముదిగొండ ప్రశాంత్ ను కమిటీ సభ్యుల సమక్షంలో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో గోరంట్ల సామెల్, గోడిశాల అనిల్, పెరమళ్ళ సునీల్, యాట ప్రకా ష్, దామెర నవీన్, వల్లమల్ల ప్రవీణ్, వేల్పుల వెంకన్న, బందెల శేఖర్, ఇటుక చింటూ, పెరమళ్ళ నరేష్, కర్నీ అఖిల్, కడారి మల్లయ్య, గౌతమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయాల్లో బట్రాజులకు ప్రాధాన్యత కల్పించాలి

**హుజూర్ నగర్, జనవరి 5 (ప్రజా జ్యోతి):** రాజకీయాల్లో భట్రాజు కులస్తులకు ప్రభుత్వాలు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర బట్రాజ్ సంఘం అధ్య క్షులు విష్ణువర్ధన్ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్ నందు నిర్వహించిన జిల్లా మొదటి వార్షికోత్సవ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బట్రాజ్ కులస్తులకు అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సంఘం అభివృద్ధికి కుల బంధువులు చేయి చేయి కలిపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం పదో తరగతి పాసైన విద్యార్థినీ, విద్యార్థులకు రుణాలు చొప్పున గోల్డ్ మెడల్, శాలువా, మెమెంటోతో సత్కరించి అభినందించారు. సంఘం కోసం పని చేసిన రాష్ట్ర జిల్లా నాయకులను సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి దేనుమకొండ శేషం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, నరసరాజు, శంకర రాజు, బహటం శ్రీనివాసరాజు, తంగెళ్ల వెంకటచంద్ర, నక్క రమాదేవి, జయప్రద, తంగెళ్ల శైలజ, కూరపాటి కృష్ణంరాజు, రఘురామరాజు, సరికొండ గణపతి రాజు, కోలాహలం లక్ష్మణ్ రాజు, బొల్లెపల్లి సీతారామరాజు, పట్టం రాజు రామరాజు, సందేశ్ ని శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్ జన్మదిన వేడుకలు

**భువనగిరి,జనవరి 5(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ,సోషల్ మీడియా ఇంచార్జ్ మోత్కుపల్లి అజయ్ జన్మదిన వేడుకలను,బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.పట్టణ అధ్యక్షులు ఏవి,కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక,విధానాలను ప్రజలకు వివరించడం లో సోషల్ మీడియా వేదికగా చురుగ్గా పని చేస్తున్న మోత్కుపల్లి అజయ్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.ఈ జన్మదిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి ఇక్బాల్ చౌదరీ, మజహర్ బబ్లు,నాగు,ఇట్టబోయిన గోపాల్,ఎండీ రహీం సుభాష్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

* రాచకొండ సీపీ సుధీర్ బాబు




**భువనగిరి,జనవరి 5(ప్రజాజ్యోతి)** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్, సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల,పనితీరు,సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు,తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా,భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సీపీ వెంట డీసీపీ రాజేష్ చంద్ర,ఏఎస్పీ రాహుల్ రెడ్డి రూరల్ సిఐ చంద్రబాబు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్



**హాలియా,జనవరి5(ప్రజా జ్యోతి) :** నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ని మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మజహార్ మొయినుద్దీన్ ఆదివారం నాగార్జునసాగర్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని రంగాలలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా సాగుతుంద న్నారు. మైనార్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్ టి యుసి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్,గీతా ప్లానర్స్ డైరెక్టర్ కాసోజు శ్రీకాంత చారి తదితరులు ఉన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**హుజూర్ నగర్ జనవరి 05 (ప్రజా జ్యోతి)** చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో కళాశాల స్నేహితులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు.మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామనికి చెందిన దగ్గుపాటి అనిల్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం విషయం తెలుసుకున్న డిగ్రీ కళాశాల స్నేహితులు వారి కుటుంబానికి 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసుగు సత్యబాబు మలిశెట్టి ప్రవీణ్ హుజూర్ నగర్ ఏజిపి సురేష్ నాయక్ మేదరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వాసులు ఉద్యోగాలకు రేస్ కాలేజీ ముందంజ



**కోదాడ టౌన్ ,జనవరి 5( ప్రజా జ్యోతి):** నేడు ఉన్నటువంటి విద్యావ్యవస్థలో ఉద్యోగాలకు సంబంధించిన వాటిలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి అని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకట్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. నేడు కోదాడ పట్టణంలోని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన వారు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా వారి చదువులను కొనసాగించి ఉన్నత స్థాయిలో ఎదిగి వారి తల్లిదండ్రులకు చదువు నేర్పినటువంటి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ టాలెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఇట్టి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి 490 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు తెలిపారు ఈ పోటీల్లో విజేతలైన వారికి ఈనెల 8వ తారీకు బుధవారం రోజున బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమన్నా నరేష్ చందు కుమార్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు సిరికొండ శ్రీనివాస్ మహేష్ రమేష్ మండవ మధు జ్యోతి శైలజ షేఫియా పుష్పలత శ్రావణి అనన్య చందన వాసంతి ఉద్విత తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ మౌళిక వసతులు అస్తవ్యస్తం

* కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వసతులు కల్పిస్తాం
*ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
*ఎమ్మెల్యే డబుల్ బెడ్రూమ్లను పరిశీలిలన

**భూధాన్ పోచంపల్లి, జనవరి 5 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని రేవణపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లోని మౌళిక వసతులు అస్తవ్యస్తంగా ఉన్నాయని త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తాంమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పురపాలకంలోని రెండో వార్డ్ రేవనపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాటి స్థితిగతులను భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా,బసవలింగేశ్వర కాలనీకి సంబంధించిన సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో సిమెంట్ రోడ్లు, నీటి వసతి, కరెంటు వసతి, డ్రైనేజీలు వసతి కల్పిస్తామని గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా కాలం గడిపారని అన్నారు. వాటికి సంబంధించిన నిధులు హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులు తీసుకొస్తామని అన్నారు. అలాగే రేవనపల్లిలో 120 , జిబ్లాక్ పల్లిలో 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కల్పిస్తామని త్వరలోనే మౌలిక వస్తువులు కల్పించడానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ తడక వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల జంగయ్య కొట్టం కరుణాకర్ రెడ్డి తడక రమేష్ గునిగంటి వెంకటేష్ కుక్క కుమార్ కొమ్ము లక్ష్మణ్ చిన్న బత్తిని బుడ్డ యాదగిరి రుద్ర చంద్రం మక్తాల నరసింహ చింతకుట్ల కృష్ణారెడ్డి జయసూర్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

* రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి
* ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి
* సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవింద్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవింద్ డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం లో జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు.ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు.నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని అవి ఏ మూలకు సరిపోవు అన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు.రేషన్ కార్డులు లేక గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం ప్రకటనకు మాత్రమే పరిమితమైంది తప్ప సంవత్సర కాలంగా ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదు అన్నారు.తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ మామిడి పుల్లయ్య పిట్టల రాణి ఒట్టే ఎర్రయ్య కప్పల సత్యం మాధగోని మల్లేష్ టేకుల సుధాకర్ రాచూరి జానకిరాముల పోతురాజు లక్ష్మి మారయ్య గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

సోమవారం,6 జనవరి 2025

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులయే పార్టీలో చేరికలు

✻ దుదియా తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.



**చిలుకూరు జనవరి 5 (ప్రజా జ్యోతి):** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు, నాయకులు చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. చిలుకూరు మండలం దుదియా తండా గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు ఆదివారం దుదియా తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. పట్టణ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెరికలకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు లావూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గుగులోతు నాగేశ్వరరావు, భూక్య సక్రం, గుగులోతు నాగేశ్వరరావు గుగులోతు రాములు భానోత్ బాలు బోడలింగా తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయ కులు బాదావత్ శ్రీనివాస్, ఉపేందర్, రామ్ సింగ్ ,నరేందర్, శివ ,బాలు, మోతిలాల్ ,వీరభద్రం తదితరులు ఉన్నారు.

## రాజపేటలో ఘనంగా1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం...

**రాజాపేట, జనవరి 5 (ప్రజా జ్యోతి)**రాజపేట ఉన్నత పాఠశాల 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనన్ని ఆదివారం ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. రాజపేటలోని చలిమిడి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు దాదాపు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. మొదటగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే గురువులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. విద్యార్థులు పూలు చల్లుకుంటూ వేదిక పైకి ఆహ్వానించారు. విద్యార్థులు గురువులు ఉపన్యాసాలు కొనసాగాయి. సామూహికంగా భోజనాలు చేశారు. గురువులను పూలమాలలు, మెమొంటో, పుష్పగుచ్ఛం, చేనేత శాలువాలతో సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందారు. బల్ల దామోదర్, రాపోలు రామచంద్రారెడ్డి, వెంకటేశం, యాదగిరి,రేవతి, బాలాంజని,ఎడ్ల బిక్షం, డీకే యాదగిరి, వెంకటరెడ్డి, ఎండి గౌస్ మియా, రేకులపల్లి విఘ్నేశ్వర్ రెడ్డి, కాసోజు బ్రహ్మచారి, వాచస్పతి, శ్రీమతి దాచేపల్లి శ్రీనివాస్, పెంట రమేష్, ఉప్పల రమేష్, మల్లయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమం లో 1999 – 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా చదువు నేర్పిన పాఠశాలను సందర్శించారు. సమావేశంలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.




# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతి పత్రం అందజేత



ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు....

**మోతె జనవరి 5 (ప్రజా జ్యోతి):** ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మోతె మండలానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ.... మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరారు. కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంలోని శెట్టి గూడెం, కోట పహాడ్, మోతె మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పై ఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు.ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అయిన ఉత్తం పద్మావతి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు జోక్యం చేసుకొని అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు మండారి డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, కొనుకుంట్ల సైదులు, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

✻మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

✻కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్, జనవరి 5 (ప్రజా జ్యోతి):** నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 123 చెక్కులకు గాను కోటి 23 లక్షల 14 వేల 268 రూపాయలు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలంలో 22 మునగాల మండలంలో 23 చిలుకూరు మండలంలో 11 కోదాడ పట్టణం రూరల్ మండలాలకు కలిపి 32 నదిగుడెం మండలం 29 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 291 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమే అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు



పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఆర్డీవో సూర్యనారాయణ కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ, నడిగూడెం తాసిల్దార్ రామకృష్ణా రెడ్డి,అనంతగిరి డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, మునగాల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, చిలుకూరు డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి పల్లెలకు బీటీ రోడ్లు సాధ్యం



కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.....



**మోతె జనవరి 5 ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి పల్లెలకు బీటీ రోడ్డు నిర్మాణం చేయడం సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా మోతె మండలంలో పలు గ్రామాలలో ఆరు కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ గిరిజన సంక్షేమ శాఖ నుంచి విడుదలైన నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.గత కొన్ని సంవత్సరాలుగా మూతి మండలంలో బీటీ రోడ్ల నిర్మాణాలు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. సర్వారం నుంచి రావిపాడు వరకు రాముని తండా నుంచి సర్వారం తో పాటు మరికొన్ని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పనులు పూర్తి చేయడం జరుగుతుంది కోదాడ నియోజకవర్గం లోని మోతె మండలానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అధిక నిధులను కేటాయించి బీటీ రోడ్ల నిర్మాణాలతో పాటు అనేక మౌలిక వసతులు ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్నాం గ్రామాలలో నెలకొన్న సమస్యలను నేరుగా నా వద్దకు తీసుకొస్తే పరిష్కారం చూపుతానన్నారు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు.

గ్రామాలలో మరే విధమైన పనులు కావాలన్నా కొడితే గతిన చేయించుకోవాలి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన వారు ఉపయోగించుకోవాలి అనంతరం వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామ వాస్తులతో మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు మైనంపాటి గురువారెడ్డి మండల అధ్యక్షుడు కీసర సంతోషి రెడ్డి మాజీ జెడ్పిటిసి భానోత్ మాతృనాయక్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డి తండు సంజీవ గౌడ్ పురుషోత్తం రావు మేకల గురు కృష్ణ హోముల వెంకన్న తో పాటు ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంత నిరుపేదలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మ హెడ్ ఎం.రమేష్ బాబు అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్ద ఆసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్య బృందంచే ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ శిభిరంలో గైనకాలజీ,ఆర్థోపెడిక్,కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్,సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్.మూర్తి,హెస్ఆర్ హెడ్ వెంకటరమణ,మెయింటెనెన్స్ పి.జె.రైడ్,ఇ హెచ్ఎస్ పి.వి.రమణ,ప్రొడక్షన్ ఎం.వి.రమణ,డీవీఎస్,అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్,జీవన్,శంకర్ నాయక్,శివరాంనాయక్,లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఎడిలు,ఉద్యోగులు,పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదిమావిష్ణు బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

*** ఈ నెల 7 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు**

*** దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి**

**చౌటుప్పల్, జనవరి 5 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో గల శ్రీ ఆది మహా విష్ణు దేవాలయం 9వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ చైర్మన్ వరకంతం జంగారెడ్డి, బొక్క భీమ్ రెడ్డి లతో కలిసి శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంలో ఆవరణంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ..ఈనెల 7 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.10 న ఉత్తర ద్వారం దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పన్నాల రాజు రెడ్డి, బొమ్మ మైసయ్య, అత్తపురం వెంకట్ రెడ్డి, రాసాల జంగయ్య, కోయిగూర బాబు, సిలువేరు లింగస్వామి, బిట్టు రాము, గోలి యాదగిరి, పిన్నింటి నవీన్ రెడ్డి,వడ్డే పల్లి పరమేష్ సూరకంటి రవీందర్ రెడ్డి, అర్చకులు భోగ హరి తదితరులు పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి

**లాటరీ ద్వారా ఎంపికైన వారికి వెంటనే స్వాధీనపరచాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్గొండ పట్టణంలో నిర్మించిన 5502 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి జనవరి 26 నాటికి లబ్ధిదారులకు స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం సుమారు ఎనిమిది వేలకు పైగా నిర్మించి 1000 మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. అనేక చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు జరిగి శిథిలావస్థకు చేరుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తయి లబ్ధిదారుని ఎంపిక చేసి స్వాధీనపరచకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ప్రజలకు పంచకుండా దుర్వినియోగం పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న అసంపూర్తిగా మౌలిక సదుపాయాలు లేకుండా నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి పూర్తిచేసి ప్రజలకు పంచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 మంది లబ్ధిదారులకు జనవరి 26 నాటికి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మాత్రమే స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ జనవరి 6 నుండి 10 వరకు పెదగడియారం సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. 15 నుండి 25 వరకు వార్డుల వారిగా లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహిస్తామని జనవరి 26న ప్రభుత్వం పంపిణీ చేయని యెడల ఫిబ్రవరి ఒకటి తర్వాత ఏ రోజు నుండైనా సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఆక్రమించి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే స్పందించి మౌలిక సదుపాయాలు పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ ఎండి సలీం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా పోరాట కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, సీత, వెంకటయ్య, లబ్ధిదారులు ఎస్ కె. లతీఫ్, పిచ్చమ్మ, సుల్తాన్, నిర్మల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.




# నగరాలకు ధీటుగా కోదాడ అభివృద్ధి కావడం అభినందనీయం

**కోదాడ టౌన్, జనవరి 5 ( ప్రజా జ్యోతి):** నగరాలకు ధీటుగా కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్ లో రంగన్న గుడి వెనుక కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు యజాసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాయల్ స్విమ్మింగ్ పూల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు కోదాడలో అత్యధిక సదుపాయాలతో స్విమ్మింగ్ పూల్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్విమ్మింగ్ తో శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతాయి అన్నారు దీర్ఘకాలిక వ్యాధులు ఊబకాయం తగ్గేందుకు స్విమ్మింగ్ దివ్య ఔషధం అన్నారు వీటితోపాటు ఆత్మరక్షణకు ఈత ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి స్విమ్మింగ్ పూల్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టి పి సి సి డెల్గేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందులకోటేశ్వరరావు, బాగ్దాద్ ఈదుల కృష్ణయ్య చింతలపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

*** అమాలి కార్మికులతో మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం**



**ఆలేరు, జనవరి 5 (ప్రజాజ్యోతి):** హమాలి కార్మికుల రక్షణ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆలేరు పట్టణం, గొలనుకొండ గ్రామంలో అమాలి కార్మికుల ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకులు ఎగుమతి దిగుమతులలో అమాలి కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడుతున్నారని, కానీ వారి శ్రమకు తగ్గ ఫలితం ప్రభుత్వాలు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా ఎగుమతి, దిగుమతి చేసే క్రమంలో దూర ప్రాంతాల నుండి పని ప్రదేశాలకు, నివాసాలకు చేరుకునే సందర్భంలో కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రభుత్వ సహాయం లేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల తరహాలో అమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం 20 లక్షలు కల్పించాలని, 10 లక్షల బీమా వైద్య సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మొరిగాడి రమేష్, మండల కన్వీనర్ సంఘీ రాజు, ఆలేరు బజారు హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అంగిరేకుల సత్యనారాయణ, జగన్, గొలనుకొండ అమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలయ్య, బాకీ యాదగిరి, అమాలి యూనియన్ నాయకులు మద్దెబోయిన ఉప్పలయ్య, ఎగ్గిడి ఐలయ్య, కట్కూరి బాలరాజు, శివ, స్వామి, ప్రభాకర్, బండి సిద్ధులు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# క్రీడల వలన శరీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చు

**చిట్యాల జనవరి 5 ప్రజా జ్యోతి:** సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆదివారం చిట్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎం పి ఎల్ కంపెనీ యాజమాన్యం విపి అజయ్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడాకారులుగా గుర్తింపు తేవాలన్నారు. క్రీడల వల్ల శారీర కద్రడత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు. యువతకు ఎల్లవేళలా కంపెనీ సపోర్ట్ ఉంటుందని తెలిపారు. సిపిఎల్ 4 క్రీడాకారులను అభినందించారు. క్రీడా కారులకు బహుమతులు పాటి దివాకర్ రెడ్డి బహూకరిస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఎల్ జి ఎం సదన్



బాబు, సాగర్ల నరేష్, వినయ్ రెడ్డి, రాహుల్, ఆసిఫ్. క్రీడాకారులు ఖలీల్, జాల రమేష్, మోయిన్, శివ, స్వామి గుండుజు, పురుషోత్తం,వేణు తదితరులు పాల్గొన్నారు

# పాడి పంటలతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి







- ప్రతి ఏటా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయం
- ప్రత్యేకంగా ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు శుభాకాంక్షలు
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నల్లగొండలో విజయవంతంగా ముత్యాల ముగ్గుల పోటీలు

**నల్లగొండ, జనవరి 5 (ప్రజా జ్యోతి)** పాడి పంటలతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, సంతూర్, సెల్సియా, క్రాఫ్ట్ వారి పెర్ఫెక్ట్, లక్ష్మీ ప్రసన్న 2కె పెయింట్స్ ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి ముఖ్య అతిథిగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ముందుగానే జిల్లా కేంద్రాలలో ముగ్గుల పోటీలను అక్కా చెల్లెళ్లు, ఆడపడుచుల కోసం నిర్వహిస్తున్న ఏకైక చానల్, ఏకైక దినపత్రిక ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అని అన్నారు. వ ఉంచి పండుగ వాతావరణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలను తనతో పాటు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఏబీఎన్తో పాటు ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి రోజూ ప్రచురిస్తూ ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొస్తుందన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గత మూడు నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్దిదారులకు చేరవేయడం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్రెడ్డి ఆసుపత్రిలో ప్రజలకు అం దాల్సిన సేవల గురించి చర్చించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను పెంపొందించడంతో పాటు ఐటీ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వాసుపత్రి సందర్శించి రోగులకు అందాల్సిన సేవల గురించి చర్చించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను పెంపొందించడంతో పాటు ఐటీ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు.అనేక మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు మరొక సారి తన తరుపున, ప్రభుత్వం తరుపున అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఒక్కో ప్రాంతంలో ఒక పేరు ఉంటుందని, భోగి, పొంగల్ ఏదైనప్పటికి దాని వెనుక ఉన్న సందర్భం మాత్రం ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండడంతో పాటు అభివృద్ధిని సాధించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు, యువతులు ఉన్నత చదువులను చదివి మంచి పేరు తీసుకురావాలని, జిల్లాకు కూడా మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆంధ్రజ్యోతి నల్లగొండ యూనిట్ బ్రాంచి మేనేజర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి మహిళల నుంచి ప్రతి ఏడాది విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. బ్యూరో ఇంచార్జి చల్లా సాంభశివారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ముగ్గుల పోటీలో విజేతలైన ప్రథమ బహుమతి పొందిన వి. దివ్య (నల్లగొండ), ద్వితీయ బహుమతి పొందిన పి. శిరీష (నల్లగొండ), తృతీయ బహుమతి పొందిన ఎం. సాయి శ్రీ (నల్లగొండ)కు బహుమతులను అందజేశారు. అదే విధంగా ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా బి.అరుణ, సీహెచ్. అరుణ, జానకి వ్యవహారించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్డి, కాంగ్రెస్ పట్టణాధ్యకులు గుమ్మల మోహన్రెడ్డి, లక్ష్మీ ప్రసన్న 2 కె పెయింట్స్ ప్రొప్రెయిలర్ నరందాస్ సైదుబాబు, నల్లగొండ యూనిట్ ఎడిషన్ ఇంచార్జి బొడ్డు కళ్యాణ్ నాగేశ్వరరావు, ఏబీఎన్ ప్రతినిధి రవి, యాడ్స్ మేనేజర్ ఆందోజు కృష్ణమాచారి, సర్క్యూలేషన్ మేనేజర్ భాస్కర్రావు, పీసీ ఇంచార్జి పులిమామిడి మహేందర్ రెడ్డి, సబ్ ఎడిటర్లు అంజద్, బాసెట్టి ప్రవీణ్, నర్సింహారావు, ఎడ్ల రాజు, ఈశ్వర్, అజీజ్, నాగరాజు, సుందర్, నరేందర్, లక్ష్మణ్, రిపోర్టర్లు కత్తుల యాదగిరి, ఉబ్బని సైదులు, గిరి ప్రసాద్, చంద్రశేఖర్ తో పాటు అల్లి వెంకన్న, అల్లి మల్లిఖార్జున్, ముచ్చర్ల విజయ్, ఏడీవీటీ సిబ్బంది కొప్పోలు చిరంజీవి కృష్ణ కొప్పు శ్రీకాంత్, గణేష్ బాస్కర్ తదితరులు ఉన్నారు.ఫస్ట్ ప్రైజ్ రావడం సంతోషంగా ఉంది: వజ్జ దివ్య, నల్లగొండ (మొదటి బహుమతి విజేత) ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో తాను మొదటి సారి పాల్గొని ప్రథమ బహుమతికి ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ప్రతి ఏటా సంక్రాంతి పం డుగకు ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మహిళలు అన్ని రంగాలలో రాణించాలి. చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

# ఘోర రోడ్డు ప్రమాదం

### వ్యక్తి మృతి అయిదుగురికి తీవ్ర గాయాలు

**భువనగిరి,రూరల్ క్రైమ్ జనవరి 5(ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా ఐదుగురికి గాయాలైన సంఘటన పట్టణ పరిధిలోని పగిడిపల్లి సమీపంలో ఆదివారం, చోటుచేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ నెహ్రు నగర్ కు చెందిన లోకాన్ వెంకటరమణ,50 కుటుంబ సభ్యులతో కలిసి ఈ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతున్న క్రమంలో అనంతరం వద్ద సర్వీస్ రోడ్డుపై కొద్దిసేపు ఆగి భోజనం చేశారు తదనంతరం తిరిగి కారులో బయలుదేరుతూ సర్వీస్ రోడ్డు వెంబడి హైవే పైకి వస్తున్న క్రమంలో వెనకనుంచి అతివేగంగా అజాగ్రత్తతో వచ్చిన టీఎస్ జీరో ఎయిట్ జేసీ 9009 బెంజ్ కారు ఒక్కసారిగా ఢీ కొట్టింది దీంతో కారులో ప్రయాణిస్తున్న వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య పుష్పలత కూతురు ఆశ్రిత అత్త కందుల అంజమ్మ మరదలు ప్రభావతి సడ్డకుడు శ్రీనసడ్డకుడు శ్రీనివాస రావులకు గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీకు తరలించి క్షతగాత్రులని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు మృతుని సడ్డకుడు శ్రీనివాస రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్హెచ్ఓ వారనాసి సంతోష్ కుమార్ తెలిపారు.




# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు,తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి రాధిక దంపతుల చిన్నారులు మేఘనాథ్ భార్గవి మోక్ష శ్రీ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని ఎన్ ఎస్ గార్డెన్స్ లో జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రాజ్యసభ మాజీసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ హాజరై పంతంగి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని చిన్నారులకు సూచించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు, డాక్టర్ కరుణాకర్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, షఫీ ఉల్లా, కుమ్మరి కుంట్ల లింగయ్య మండాది గోవర్ధన్ రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సహోదరుడు దేవత కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నా శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు కక్కిరేణి బంటు కృష్ణ బచ్చు పురుషోత్తం మెట్రో నరసయ్య బాలు 10 టి వి రాంబాబు, ప్రజా జ్యోతి అజయ్ గౌడ్,నమస్తే తెలంగాణ నాగేందర్ కక్కిరేణి ఆనంద్ హరీష్ శేఖర్ రెడ్డి అమరవాది శ్రావణ్ జగదాసు సత్యనారాయణ నాగయ్యఏలుగురి రామా కిరణ్ గౌడ్ మహేష్ గౌడ్ గౌడ్ పట్టేటి కిరణ్ ఆకుల మారయ్య అయితగాని మల్లయ్య గౌడ్ మాదిరెడ్డి గోపాల్ రెడ్డి దండి వెంకట్ రెడ్డి రమణ ఎక్సరే శీను దేశ గాని శ్రీనివాస్ తండు సైదులు గౌడ్ తోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు,వ్యాపార అసోసియేషన్ నాయకులు,ప్రముఖ డాక్టర్లు,జర్నలిస్టులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ ప్రముఖులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత ట్రాక్టర్ సీజ్

### అడ్డగూడూర్ ఎస్ఐ డి నాగరాజు



**అడ్డగూడూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని మరియు ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలియజేశారు వివరాల్లోకి వెళితే డి రేపాక గ్రామానికి చెందిన రవిరాజు తండ్రి సోమరాజు అనే వ్యక్తి అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క ట్రాక్టర్ నందు మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు అక్కడికి ఎస్సై వారి బృందం చేరుకొని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని ట్రాక్టర్ ను పట్టుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్స్ ను సీజ్ చేయడం జరిగింది అని ఎస్ ఐ తెలియజేశారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు

*** జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):** చెస్ క్రీడతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -7, 9,11,15 బాల బాలికల చెస్ పోటీలలో విజేతలకు షీల్డ్ లు,సర్టిఫికెట్స్ అందజేసి మాట్లాడారు.అంతకు ముందు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారుల సమక్షంలో బారీ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు.ఎక్కడ ఇలాంటి పోటీలున్న చెస్ క్రీడాకారులు పాల్గొని క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకొని,తమ ప్రతిభను చాటాలన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వంద మంది క్రీడాకారులు హాజరుకాగా 24 మంది విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు సాయికుమార్,సహాయ కార్యదర్శి లింగారెడ్డి,కోశాధికారి వెంకట మురళీ,కార్యవర్గ సభ్యులు జానయ్య,రాజేష్,నరసింహారావు,శాంతి కుమార్,భిక్షం,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే నాధ్యేయం

*** ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

**హాలియా,జనవరి5(ప్రజా జ్యోతి) :** నియోజక వర్గ ప్రజల సంక్షేమమే నాధ్యేయంగా పనిచేస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ లోని విజయ్ విహార్ లో నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన దివ్యాంగులకు తన సొంత ఖర్చులతో సమకూర్చిన ట్రై సైకిళ్లు (బ్యాటరీతో నడిచే)పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పరిపాలనలో సంక్షేమం అభివృద్ధి నోచుకోలేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా పరిపాలనలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.అభివృద్ధి సంక్షేమం రెండు నా కళ్ళు అన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,ఐఎన్ టి యుసి అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బజ్జీలు వేసి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

***మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి**

***సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె 27 వ రోజు కు చేరింది**

***కేంద్ర ప్రభుత్వ పథకమని దాటవేత**

*** జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ,బొమ్మగానిరాజు**



**నల్గొండ జనవరి 5 (ప్రజా జ్యోతి):** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నలగొండ జిల్లా కలెక్టరేట్ ముందు 27వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది సమ్మెలో భాగంగా ఈరోజు బజ్జీలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ.. మీడియా ముఖంగా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకమని దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని ఎన్నికల ముందు మా వ్యవస్థపైన పూర్తి అవగాహన ఉన్నది అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నే మా సమస్యని పరిష్కరిస్తానని మాట ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా గాంధీ, మండల విద్యా వనరుల కేంద్రం, భవిత సెంటర్, జిల్లా స్థాయి, పాఠశాల స్థాయి, కాంప్లెక్స్ స్థాయి లలో బోధన మరియు విద్యా సంబంధ అనేక రకాల పనులు నిలిచిపోయాయని తక్షణమే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తక్షణమే పేస్కేల్ లేదా బేసిక్ పే అమలు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 27 రోజులుగా వివిధ రూపాలలో నిరసనలను తెలియజేస్తున్న సరైన స్పందన లేకుండా బెదిరింపు ధోరణిలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ విధంగా స్పందించడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పాలడుగు పుష్పలత , సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న,దారం శ్రీనివాస్, ఇటికాల రమేష్, వసంత, సుజాత, మంగ నిరంజన్, చెరక వెంకటకృష్ణ,వేముల నాగయ్య,సుంకోజు భిక్షం, రాగిపని బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, నర్సింగోజు జానకి రాములు, అజీమ్ బాబా, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్,కారింగు జానయ్యా, జెల్ల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి పౌరుల బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ అండ



*** మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వాలదే**

*** పౌష్టిక ఆహార లోపంతో రక్తహీనతకు గురవుతున్న చిన్నారులు, మహిళలు వారి పై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగాయి**

*** రోజురోజుకు తగ్గుతున్న ఆడపిల్లల నిష్పత్తి**

*** సోషల్ మీడియాలో అశ్లీలాన్ని ప్రభుత్వాలే నియంత్రించాలి**

*** ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** మహిళల చిన్నారుల భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి పేర్కొన్నారు. నల్లగొండలోని బాల భవనంలో వీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల సాధన, బాలల రక్షణ కై పోరాడతామన్నారు. మహిళలు, బాలలకు పౌష్టిక ఆహారం అందకపోవడం దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశంలో నానాటికి చిన్నారులు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు. దీనివలన అనేక దుష్ప్రభావాలు సమాజం పై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. నేడు మద్యం మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు. మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు, సీరియల్స్, అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని ఆరోపించారు. వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దాడులపై సమగ్రంగా చర్చలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు, క్రమశిక్షణ పైన మంచి మార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా రైతు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబురాలను ఘనంగా నిర్వహించాలి

**డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ జిల్లాల్లో నేడు సంబరాలు నిర్వహించాలని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా సంబరాలు నిర్వహించాలని పేర్కొన్నారు.రైతు రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా కార్యక్రమంలో వివరిస్తూ మీడియా సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని తెలిపారు.గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఆదాయ మార్గాలు కుంటుపడినా, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తున్న అంశాలపై ప్రజలను, రైతులను కాంగ్రెస్ కేడర్ ను కలుపుకొని సంబరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబురాల కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రీడలు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయి..

**-క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన నాంపల్లి ఎస్సై**



**నాంపల్లి,జనవరి,05(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని మెల్లవాయి గ్రామంలో మెల్లవాయి యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంటు ను ఆదివారం నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో టోర్నమెంటు సహాయకులు చింతల ప్రసాద్ యాదవ్, వడ్లకొండ రమేష్ యాదవ్, పల్స నరసింహా గౌడ్, సైదులు గౌడ్, చేపూరి సీతారాములు, దాతలు స్థానిక మాజీ ఎంపీటీసీ బత్తుల వంశీ తదితరులు పాల్గొన్నారు.